క్లుప్తంగా

నిబద్ధతతో పనిచేస్తే గుర్తింపు తప్పనిసరి



గణేశ్వరరావు దంపతులను సత్కరిస్తున్న సిబ్బంది

నల్లజర్ల: అంకితభావంతో పనిచేసిన ఏఉద్యోగి అయినా ప్రజాభిమానం చురగొంటారని ఆకోవకు చెందిన ఉద్యోగే అనంతపల్లి సబ్‌పోస్ట్‌మాష్టర్ కూచిమంచి గణేశ్వరరావు అని రాజమండ్రి డివిజనల్ పోస్టల్ కార్యాయల ఏఓ సురేష్ అన్నారు. అనంతపల్లి బ్రాంచి పోస్టుమాష్టరుగా పనిచేస్తూ పదవి విరమణ చేసిన కూచిమంచి గణేశ్వరరావు, లక్ష్మి దంపతులను శాలువా, పూలమాలలతో శనివారం స్థానిక సిబ్బంది, ఖాతాదారులు ఘనంగా సత్కరించారు. ఏఓ మాట్లాడుతూ ఉత్తమ బ్రాంచి పోస్ట్‌మాష్టర్‌గా ప్రభుత్వ గుర్తింపు పొందారని గణేశ్వరరావు శేష జీవితాన్ని సుఖ, సంతోషాలతో, ఆయురారోగ్యాల్యతో గడపాలని ఆకాంక్షించారు. నూతన బ్రాంచి పోస్టు మాష్టర్ యం.రామ్మోహనరావు, గుండేపల్లి, తూర్పుచోడవరం, తెలికిచెర్ల, అచ్చన్నపాలెం బ్రాంచి పోస్టు మాష్టర్లు గోపి, విమలారాణి, సిబ్బంది, ఖాతాదారులు తదితరులు పాల్గొన్నారు.

క్షయ వ్యాధితో అప్రమత్తంగా ఉండాలి



క్షయ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్లను అందజేస్తున్న వైద్య సిబ్బంది

నిడదవోలు: క్షయ వ్యాధి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సామాజిక ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ ఫైయాజ్ అన్సారీ సూచించారు. నిడదవోలు ప్రభుత్వాసుపత్రిలో క్షయ వ్యాధిపై అవగాహన సదస్సును శనివారం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, రాత్రిపూట చెమటలు పట్టడం, తరచూ జ్వరం, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం వంటి లక్షణాలు ఉన్నవారు దగ్గరలోని ప్రభుత్వాసుపత్రిలో నమునాలు ఇచ్చి పరీక్ష చేయించుకోవాలన్నారు. టీబీ ముక్తి భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శ్రీ సర్వరాయ షుగర్స్ టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహార కిట్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రెహనా, హెడ్ నర్సు హెబ్సిబా, ఎస్‌టీఎస్ఆర్ పోతురాజు, ఎల్‌టీ రాజ్‌కుమార్, పుష్ప శివకుమార్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఎంపీడీవోకు సత్కారం



రాజమనోహర్‌ను సత్కరిస్తున్న అరుంధతి ఫెడరేషన్ నాయకులు

గోపాలపురం: పుట్టిన ఊరిలోనే ఉద్యోగ జీవితాన్ని ప్రారంభించి అనంతరం ఎంపీడీవోగా ఉన్నత పదవి అధిరోహించడం గర్వించదగ్గ విషయమని తూర్పు గోదావరి జిల్లా అరుంధతీ ఉద్యోగ ఉపాధ్యాయ ఫెడరేషన్ చైర్మన్ కేవీవీ సత్యనారాయణ అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపీడీవో గెల్లా రాజమనోహర్‌ను ఫెడరేషన్ కమిటి సభ్యులు సత్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ సత్యనారాయణ మాట్లాడుతూ రాజకీయ నాయకులకు, ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సమస్యల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి రాజ మనోహర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కమిటి సభ్యులు కె మదుశేఖర్; చాపల బాబూరావు, శ్రీనివాస్, మోహన్ సభ్యులు పాల్గొన్నారు.

పొగాకు రైతులపై వివక్ష తగదు

గోపాలపురం: మండల పరిధిలోని పొగాకు రైతుల పట్ల వేలం కేంద్రంలోని బోర్డు సిబ్బంది వివక్ష చూపుతున్నారని చిన్న, సన్నకారు రైతులను పట్టించుకోవడం లేదని సిద్ధి వినాయక పొగాకు రైతు సంఘం అధ్యక్షుడు ఇల్లూరి పెంటలరాజు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం పొగాకు వేలం కేంద్రం సమీపంలోని రైతు సంఘం భవనం వద్ద నిర్వహించిన ప్రైవేటు కంపెనీల సమావేశంపై బోర్డు సిబ్బంది తమ వర్గం రైతు సంఘం అధ్యక్షులకు కాని, సభ్యులకు సమాచారం ఇవ్వకుండా, వేరే రైతు సంఘం సభ్యులను వేదికపై కూర్చోపెట్టి అవమానించారని మండిపడ్డారు. సభా వేదికపైకి ఇరు వర్గాల సంఘ సభ్యులకు సమాచారం అందించాల్సిన బాధ్యత బోర్డు అధికారులకు ఉందన్నారు. కానీ ఏకపక్షంగా వ్యవహరిస్తూ సిద్ధివినాయక రైతు సంఘాన్ని అవమానపరచడాన్ని పెంటలరాజు తీవ్రంగా వ్యతిరేకించారు. పొగాకు బోర్డులో సన్నచిన్నకారు రైతులు పక్షాన నిలబడి రైతులకు మేలు చేయాలి తప్ప, పెద్ద పెద్ద రైతుల పక్షాన నిలబడి చిన్నరైతులకు ఆర్థిక నష్టాన్ని కలిగిండచం బాధాకరమన్నారు. ఇప్పటికైనా బోర్డు అధికారులు సమన్యాయం పాటించకపోతే గుంటూరు పొగాకు బోర్డు అధికారులకు ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు.

జర భద్రం బ్రదరూ!

- మరమ్మతులకు నోచుకోని వైనం
- ప్రమాదాలకు గురవుతున్న వాహనచోదకలు
- నిమ్మకునీరెత్తినట్లు అధికారుల తీరు



కానూరు-నడుపల్లికోట రోడ్డు దుస్థితి



పెరవలి ఆర్‌అండ్‌బీ రోడ్డులో గోతులు



కానూరు రహదారిలో గొయ్యి

పెరవలి: పల్లెలే రాష్ట్ర ప్రగతికి, దేశాభివృద్ధికి పట్టుకొమ్మలు. కానీ కూటమి ప్రభుత్వం గ్రామీణ రోడ్ల విషయం గాలికొదిలేసిందనే చెప్పాలి. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనపై ప్రభుత్వం దృష్టి పెట్టినప్పుడే అభివృద్ధి సాధ్యం. ప్రస్తుతం పల్లెల్లో దానికి విరుద్ధంగా రహదారుల పరిస్థితి కనిపిస్తోంది. నిడదవోలు నియోజకవర్గంలోని రహదారులన్ని మొత్తం గోతులమయమే..! రెండు నిమిషాల ప్రయాణం కూడా సాఫీగా సాగని పరిస్థితి. ఇటీవల తుఫాన్ ప్రభావంతో కురిసిన వర్షాలు కారణంగా నియోజకవ్గంలోని రోడ్లన్నీ ఛిద్రమైపోయాయి. గత పదిహేను రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో చాలాచోట్ల వర్షం నీరు రోడ్లపై నిలిచి రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. ఒక్కసారిగా వర్షాల కారణంగా దెబ్బతినడంతో గతంలో మాదిరిగానే రోడ్లు ఉన్నాయనే భావనతో వాహనాలను వేగంగా నడిపి ప్రమాదాలకు గురవుతున్నారు.

నియోజకవర్గంలో పరిస్థితి

ముఖ్యంగా నిడదవోలు-నరసాపురం, కానూరు-నడుపల్లి కోట, కానూరు- కానూరు అగ్రహారం, కొత్తపల్లి- అగ్రహారం రోడ్డు, ఖండవల్లి- కోడవల్లి, కానూరు- తణుకు ఆర్‌అండ్‌బీ రహదార్ల పరిస్థితి దమనీయంగా మారింది. ఈ మార్గల్లో ప్రయాణం చేయాలంటేనే ప్రాణాలు అరచేతిలో పెట్టుకోవాల్సి వస్తున్నదని ప్రయాణీకులు వాపోతున్నారు. గోతులు వలన నిత్యం ఏదో ఒక ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. దీనికి తోడు వర్షకాలం కావడంతో రోడ్డుపై చిప్స్, రాళ్ల తేలి ద్విచక్ర వాహనాలు అదుపుతప్పి ప్రమాదాల భారిన పడుతున్నారు. రోడ్డు ఎత్తుపల్లాలుగా ఉండటంతో భారీ వాహనాలు పక్కకు ఒరుగుతున్నాయి. నిడదవోలు నరసాపురం ఆర్‌అండ్‌బీ రహదారిలో కాపవరం నుంచి కానూరు వరకు సుమారు 12 కిలోమీటర్లు రోడ్డు అధ్వానంగా తయారవ్వటంతో గత ఏడాది కాలంగా ఎంతోమంది మృత్యవాత పడగా, పలువురు క్షతగాత్రులుగా మిగిలిపోయారు.

రహదారుల విస్తీర్ణం

పెరవలి మండలం పరిధిలోని ఆర్‌అండ్‌బీ రహదారులు 40 కిలోమీటర్లు విస్తరించి ఉండగా వీటిలో 25 కిలోమీటర్లు గోతులు పడి అధ్వానంగా తయారయ్యాయి. ముఖ్యంగా నిత్యం రద్దీగా ఉండే నిడదవోలు-నరసాపురం ఆర్‌అండ్‌బీ రహదారిలో ప్రమాదాల బారిన పడి ప్రాణాలు కోల్పోయిన వారు వందల్లో ఉండగా, కాళ్ళు, చేతులు విరగొట్టుకొని అంగవైకల్యం పొందినవారు, ప్రమాదాలకు గురై గాయాలపాలవ్విన వారు సంఖ్య కొదవేలేదు.

ప్రమాదాలకు నిలయాలు..

అడుగుకో గొయ్యి, గజానికో గుంతలతో వాహనాలు కూడా వెళ్లలేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ రికార్డులు ప్రకారం పెరవలి మండలంలో గత రెండేళ్ల కాలంలో 355 ప్రమాదాలు జరగగా 97 మంది మృతి చెందారు. 225 మంది క్షతగాత్రులుగా మారగా, రికార్డుల్లో నమోదు కానివి ఎన్నో ఉన్నాయి. ఈ ప్రమాదాలకు ముఖ్యకారణం దారుణమైన రోడ్లు వాటిలో ఏర్పడిన గోతుల వలనేనని వాహనదారులు వాపోతున్నారు. తరుచుగా ప్రమాదాల బారిన పడుతున్న ప్రయాణికులు రహదారుల్ని బాగు చేసి మా ప్రాణాలకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

దేవరపల్లి: గుండుగొలను-కొవ్వూరు ప్రధాన రహదారి వర్షాలకు దెబ్బతింది. రహదారిపై పలు ప్రాంతాల్లో భారీ గోతులు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. గోతుల్లో వర్షపు నీరు చేరి రాత్రి సమయంలో ద్విచక్ర వాహనాలు ప్రమాదాలకు గురవుతున్నాయి. లక్ష్మీపురం అడ్డరోడ్డు వద్ద, దేవరపల్లిలోని మూడు రోడ్ల ప్రధాన కూడలిలో గోతులు ప్రమాదకరంగా ఉన్నాయి. అధికారులు గోతులను వెంటనే పూడ్చి ప్ర మాదాల నుంచి కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

బూడిదతో సరిపెట్టారు



గత ప్రభుత్వంలో రోడ్లు వేయలేదని జనసేన నాయకులు గగ్గోలు పెట్టారు. ప్రస్తుతం వారి ప్రభుత్వమే అధికారంలో ఉండగా అవే గోతులను బూడిదతో పూడ్చివేసి చేతులు దులుపుకున్నారు. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు ఆ గోతులే వాహనదారుల పాలిట మృత్యశాపంగా మారాయి.

అరిగెల వెంకటేశ్వరరావు, వాహనదారుడు, ముక్కామల

మరమ్మతులు చేపట్టాలి



భారీ గుంతలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. ఈ మార్గంలో ప్రయాణించాలంటేనే భయపడేలా తయారయ్యాయి. కనీస పర్యవేక్షణ లేకపోవడంతో..ప్రమాదాలు సైతం చోటు చేసుకుంటున్నాయి. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించి రహదారులు బాగు చేయాలి.

మెట్టే సత్యనారాయణ, వాహనదారుడు లంకమాలపల్లి

బండి పట్టాభిరామయ్యకు సత్కారం



బండి పట్టాభిరామయ్యను సత్కరిస్తున్న పార్టీ నాయకులు

తాళ్లపూడి(కొవ్వూరు): వైఎస్సార్ సీపీ ఇంటలెక్చువల్స్ ఫోరం కార్యదర్శిగా నియమితులైన మాజీ ఏఎంసీ చైర్మన్ బండి పట్టాభిరామయ్యను శనివారం పెనకనమెట్ట సావరంలో పలువురు కాపు నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ సందర్భంగా ఆయన పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా మాజీ ప్రచార కమిటీ అధ్యక్షుడు తోట రామకృష్ణ, కొవ్వూరు పట్టణ అధ్యక్షుడు చిట్టూరి అన్నవరం, తాళ్లపూడి మండల కాపు సంఘం అధ్యక్షుడు నామా ప్రకాశం, జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షుడు ఇంటి వీరాజు తదితరులున్నారు.

విద్యార్థులకు వాటర్ బాటిళ్ల పంపిణీ

నిడదవోలు: రోటరీక్లబ్ ఆఫ్ నిడదవోలు ఆధ్వర్యంలో పట్టణంలోని డాక్టర్ బీవీఎల్ఎన్‌రాజు పాఠశాల విద్యార్థులకు కారింకి వెంకట సూర్యచంద్రరావు జయంతి సందర్భంగా కుటుంబసభ్యుల ఆర్థిక సహాయంతో 63 మంది విద్యార్థులకు వాటర్ బాటిల్స్, స్వీట్స్ శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు మీసాల శివరామ హరిప్రసాద్, దారపురెడ్డి శ్రీరామప్రతాప్, సభ్యులు గోపిరెడ్డి శ్రీనివాస్, ఎండీ ఫయాజ్, కారింకి విజయలక్ష్మి, ఆకుల ముకుందరావు, సూర్య కుమారి తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మండల కమిటీల ప్రకటన

తాళ్లపూడి(కొవ్వూరు): కొవ్వూరు నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాలకు సంబంధించి వైఎస్సార్ సీపీ మండల పార్టీ కమిటీలను పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు నూతన కమిటీలను ప్రకటించారు

తాళ్లపూడి మండలం కమిటీ

అధ్యక్షుడు కొసన శివశంకర్ ,ఉపాధ్యక్షుడు ఎలిపే సూర్యప్రకాష్, ప్రధాన కార్యదర్శి నరాలశెట్టి వెంకటేశ్వరరావు,ప్రధాన కార్యదర్శి నూలా పోసియ్య, ప్రధాన కార్యదర్శి సిర్రా గంగారావు,ప్రధాన కార్యదర్శి గురుపతి సోమరాజు, కార్యదర్శి అనిసెట్టి సూర్యచంద్రం, కార్యదర్శి పిట్టా తమ్మారావు,కార్యదర్శి జొన్నకూటి వంశీ, సెక్రటరీ తైలం ప్రసాద్, సెక్రటరీ పొనుగుతాటి నాగు, కార్యనిర్వాహక సభ్యుడు జొన్నకుటి కుమార్ రాజా, కార్యనిర్వాహక సభ్యుడు బొంత సాయి, కార్యనిర్వాహక సభ్యుడు కొండ్రు రామయ్య, కార్యనిర్వాహక సభ్యుడు సిహెచ్ సత్యనారాయణ, కార్యవర్గ సభ్యుడు ఇంటి నాగేశ్వరరావు,కార్యవర్గ సభ్యుడు మందపాటి ప్రసాద్ , కార్యవర్గ సభ్యుడు గడ్డం చినబాబు,కార్యనిర్వాహక సభ్యుడు అనిసెట్టి సూర్యచంద్రం, కార్యవర్గ సభ్యుడు కొడమంచిలి రామకృష్ణ , కార్యవర్గ సభ్యుడు ముమ్మిడివరపు మదన్ కుమార్ , కార్యవర్గ సభ్యుడు అయినపర్తి రత్నబాబు, కార్యనిర్వాహక సభ్యురాలు గోత్రం సుజాత, కార్యనిర్వాహక సభ్యుడు జొన్నకూటి భరత్, కార్యనిర్వాహక సభ్యుడు గనిసెట్టి అప్పారావు, కార్యవర్గ సభ్యుడు కొయ్య శ్రీనివాస్.

కొవ్వూరు పట్టణ కమిటీ..

అధ్యక్షుడు యజ్జల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కరింకి వెంకటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి డి.శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొండాటి దేవ, ప్రధాన కార్యదర్శి సిద్ధన వాసు, ప్రధాన కార్యదర్శి సుర్ల నగేష్ , సెక్రటరీ షేక్ షరీఫ్, కార్యదర్శి వాసుపల్లి రాంబాబు, కార్యదర్శి కె.చిన్ని బాబు, కార్యదర్శి నేతల వెంకటేష్ ,కార్యదర్శి మద్దుకూరి గణేష్ , కార్యవర్గ సభ్యుడు బొట్టా నాగరాజు , కార్యనిర్వాహక సభ్యుడు కామెడీ వీరబాబు, కార్యవర్గ సభ్యుడు మెరుగు శ్రీను, కార్యవర్గ సభ్యుడు తలపోగుల నాగేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యుడు జంగం ప్రసాద్, కార్యనిర్వాహక సభ్యుడు దగ్గాల శామ్యూల్, కార్యనిర్వాహక సభ్యుడు డి.దక్షిణామూర్తి , కార్యనిర్వాహక సభ్యుడు పి.సురేష్ , కార్యవర్గ సభ్యుడు గోసాల శ్రీనివాస్ ,కార్యవర్గ సభ్యుడు బోడపాటి మదన్ , కార్యనిర్వాహక సభ్యుడు డి. గిరి , కార్యవర్గ సభ్యుడు బొల్లా వెంకటేశ్వరరావు ,కార్యవర్గ సభ్యుడు పాకా మోహన్ రావు, కార్యనిర్వాహక సభ్యుడు కాకి అనిల్ సూర్య, కార్యనిర్వాహక సభ్యుడు ఎం.శ్రీనివాస్.

కొవ్వూరు మండలం..

అధ్యక్షుడు కొటికలపూడి అబ్రహం లింకన్, ఉపాధ్యక్షుడు మర్‌రెశెట్టి నాగరాజు, ప్రధాన కార్యదర్శి కీలూరు యేసు, ప్రధాన కార్యదర్శి దాసరి సతీష్ , ప్రధాన కార్యదర్శి అడ్డూరు వీరరాజు, ప్రధాన కార్యదర్శి వత్యా రమేష్, కార్యదర్శి మిద్దె వీర వెంకట సత్యనారాయణ, సెక్రటరీ బ్రహ్మాజీ , కార్యదర్శి వరిగిటి అబ్రహం, కార్యదర్శి వెట్ల సుబ్బారావు,సెక్రటరీ గగ్గిలపు రాజేష్, కార్యనిర్వాహక సభ్యుడు జట్టికా తాతబ్బాయి, కార్యవర్గ సభ్యుడు కాకరబర్తి రమేష్ ,కార్యవర్గ సభ్యుడు అంబటి రవికుమార్, కార్యనిర్వాహక సభ్యుడు అబ్రహం , కార్యనిర్వాహక సభ్యుడు జమ్ము లక్ష్మరావు, కార్యవర్గ సభ్యుడు సిద్ధగాని నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు ఈతకోట నాగరాజు, కార్యవర్గ సభ్యుడు పసుపులేటి కొండా, కార్యవర్గ సభ్యుడు గుడిల శ్రీను, కార్యనిర్వాహక సభ్యుడు పచ్చిపాల పోశియ్య, కార్యవర్గ సభ్యుడు కటిక రమేష్, కార్యవర్గ సభ్యుడు చావా దామోదర్ రావు , కార్యవర్గ సభ్యుడు కంబవర్తి గంగరాజు,కార్యనిర్వాహక సభ్యుడు వెంబరు సత్యనారాయణ,కార్యవర్గ సభ్యుడు గాజుల సత్యనారాయణ.

చాగల్లు మండలం..

అధ్యక్షుడు కుందుల సాయి వెంకట సుబ్రహ్మణ్యం, ఉపాధ్యక్షుడు కనికెళ్ల కిషోర్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఎల్లే రాంబాబు,ప్రధాన కార్యదర్శి తోలేటి గోపాలస్వామి, ప్రధాన కార్యదర్శి చల్లా బాలాజీ, ప్రధాన కార్యదర్శి వీరవల్లి సత్యనారాయణ, కార్యదర్శి కరిచెర్ల మధు, కార్యదర్శి కొక్కిరపాటి రాకేష్ కుమార్ వర్మ , కార్యదర్శి షేక్ వలి , కార్యదర్శి మానె సత్యనారాయణ ,కార్యదర్శి చిలకా సత్యనారాయణరావు, కార్యవర్గ సభ్యుడు కోటిచుక్కల శ్రీనివాస్, కార్యనిర్వాహక సభ్యుడు అత్యూరి మణికంఠ, కార్యవర్గ సభ్యుడు తొర్లపాటి తిరుమల రావు, కార్యవర్గ సభ్యుడు పెదపాటి గోవిందు , కార్యనిర్వాహక సభ్యుడు బుర రాజు, కార్యవర్గ సభ్యుడు మరపట్ల గంగాధరం, కార్యవర్గ సభ్యుడు నువ్వు తండ్రి సత్యనారాయణ, కార్యనిర్వాహక సభ్యుడు మెంటిమి సువర్ణ రాజు, కార్యవర్గ సభ్యుడు తమ్మినేని రమణ, కార్యనిర్వాహక సభ్యుడు బొటు రాజు , కార్యనిర్వాహక సభ్యుడు కాజ సత్య లింగం, కార్యవర్గ సభ్యుడు వల్లేపల్లి ఆనంద్, కార్యనిర్వాహక సభ్యుడు చిన్నం చంద్రశేఖర్, కార్యవర్గ సభ్యుడు కరటూరి వెంకటేశ్వరరావు, కార్యనిర్వాహక సభ్యుడు సోంగా ఐజాక్ తదితరులను కమిటీ సభ్యులుగా ప్రకటించారు. కమిటీలోని సభ్యులు ఆయా మండల పరిధిలోని పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని పార్టీ అధినేత ఆదేశించారు.

ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి స్థల పరిశీలన



నిర్మాణం కోసం స్థలాన్ని పరిశీలిస్తున్న అధికారులు

పెరవలి: జాతీయ రహదారిపై పెరవలి మండలం అన్నవరప్పాడు వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద భక్తుల రద్దీ పెరగడంతో నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణానికి జాతీయ అధికారులు స్థలాన్ని పరిశీలించారు. ఆలయ ఈఓ మీసాల రాధాకృష్ణ మాట్లాడుతూ ప్రతి శనివారం 10 వేలకు పైగా భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకొంటున్నారని దీని వలన జాతీయ రహదారిపై ప్రమాదాలు జరుగుతున్నాయని సమస్యను మంత్రి కందుల దుర్గేష్, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురందరేశ్వరికి సిఫార్సు లేఖలు అందించడంతో వాటి ఆధారంగా అధికారులు వచ్చారన్నారు. పరిస్థితులను బట్టి బ్రిడ్జి నిర్మాణం చేయవలసి ఉందని చెప్పారని త్వరలోనే ఉన్నతాధికారులకు నివేదికలు అందిస్తామన్నారని అధికారులు వివరించినట్లు తెలిపారు.

ఎస్సీ వర్గీకరణకు అసెంబ్లీలో చట్టం చేయాలి



సన్నాహక సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు మాదిగ

దేవరపల్లి: త్వరలో జరగనున్న ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణపై మొదటి వరసలో 7 శాతం మాదిగలకు ఇచ్చి చట్టాన్ని అమలు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు పేరుపోగు వెంకటేశ్వరరావు మాదిగ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలోని దుద్దుకూరులో ఎంవీఆర్ పంక్షన్ హాల్లో శనివారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మూడు దశాబ్దాల మాదిగల మహోద్యం సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై స్పష్టమైన వైఖరి ప్రకటించలేదన్నారు. గతంలో ఎస్సీ వర్గీకరణ చేసిందని, ఇప్పుడు మాదిగలకు సమన్యాయం అసెంబ్లీలో చట్టం చేస్తారనే నమ్మకం ఉందన్నారు. నవంబరులో ×ఛలో విజయవాడ మాదిగ్జ సభకు రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున తరలి రావాలని ఆయన పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బొబ్బిలి వెంకటరాసు, బల్లంకల రాజు, చెట్టి సుజనరావు, కొడవటి బుజ్జిబాబు, ప్రత్తిపాటి రాంబాబు, సిర్రా రాజు, వనము నాగేశ్వరరావు, మట్టా వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

చలో విజయవాడను విజయవంతం చేయాలి

నల్లజర్ల: సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరుతూ సెప్టెంబర్ 1వ తేదిన 2 లక్షల మంది సీపీఎస్ ఉద్యోగులతో విజయవాడలో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్టు ఏపీ సీపీఎస్ ఈఏ బొందల శ్రీనివాసరావు వెల్లడించారు. సీపీఎస్ రద్దుకోరుతూ పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని నిర్వహించతలపెట్టే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ మేరకు శనివారం సాయంత్రం నల్లజర్లలో కార్యక్రమానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఉపాధ్యాయులతో ఆవిష్కరించారు. అధికారంలోకి వచ్చాక సంవత్సరంలోపే సీపీఎస్‌కు మేలైన పరిష్కారం చూపుతామన్న ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారంలోకి వచ్చి సంవత్సరంన్నర అయినా ఎటువంటి నిర్ణయం తీసుకోలేదని మండిపడ్డారు. సీపీఎస్ ఉద్యోగులతో మాట్లాడటానికి సైతం కూటమి సర్కారు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. సీపీఎస్ ఉద్యోగులందరూ ఈ సభలో పాల్గొని ప్రభుత్వానికి నిరసన తెలిజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జి.చిట్టిబాబు, టి.నాగేశ్వరావు, జి.రాంబాబు, నాగరాజు, వెంకటేష్, వేణు, వెంకన్నబాబు పాల్గొన్నారు.

రాష్ట్రంలో మాఫియా పాలన



బాబు మోసాలను ప్రజలకు వివరిస్తున్న తలారి వెంకట్రావు, పార్టీ నాయకులు

తాళ్లపూడి(కొవ్వూరు): 'ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తు..రాష్ట్రంలో అన్నింటా మాఫియా పాలన సాగుతుందని' కొవ్వూరు నియోజకవర్గ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ప్రశ్నించారు. కొవ్వూరు పట్టణ పరిధిలోని ఔరంగాబాద్‌లో శనివారం బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ గ్రామ స్థాయి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల నాయకులతో కలిసి గ్రామంలో కూటమి ప్రభుత్వ మోసాలపై రచ్చబండ నిర్వహించి చంద్రబాబు ఇచ్చిన హామీలు, అమలు చేకుండా చేస్తున్న మోసాలను స్థానిక ప్రజలకు వివరించారు.

హామీ ఇస్తారు కాని.. అమలు చేయరు

రచ్చబండలో తలారి మాట్లాడుతూ..చంద్రబాబు 15 నెలల పాలనలో ఇప్పటి వరకు సుమారు రూ. 81 వేల కోట్లు ప్రజలు మోసపోయారన్నారు. తల్లికి వదనం పథకంలో 20 లక్షల మంది తల్లులకు పథకం వేయకుండా మోసం చేసారన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఇస్తానని చెప్పి ఒకటి మాత్రమే ఇవ్వడం మోసం కాదా , 50 ఏళ్లు దాటిన బీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు పింఛన్ ఇస్తానని చెప్పి ఇవ్వక పోవడం మోసం కాదా, ఏడాదికి 20 లక్షల ఉద్యోగాలు, నిరుద్యోగ భృతి రూ.3 వేలు అందిస్తానని ఇవ్వలేదు ఇది మోసం కాదా అని ప్రశ్నించారు. బాబు మాట ఇస్తారు కాని వాటిని అమలు చేయరన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు కంఠమణి రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్సీ కోడూరి శివరామకృష్ణ, పట్టణ కన్వీనర్ చిట్టూరి అన్నవరం, మహిళా అధ్యక్షురాలు లిల్లి పద్మ, అంకోలు పద్మలీల, నాయకులు పరిమి సోమరాజు, తోట రామకృష్ణ, పాకా మోహనరావు, మెరిపో వీర్రాజు, పుల్లూరి రాజు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం

చాగల్లు: బాల్య వివాహాలు చట్టరిత్యా నేరమని, వాటిని ఎవరూ ప్రోత్సహించవద్దని కొవ్వూరు ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి (నిడదవోలు కోర్టు ఇన్‌ఛార్జ్) జి.సాయికృష్ణ అన్నారు. చాగల్లు జెడ్పీ హైస్కూల్‌లో బాల్యవివాహాలు, ఎస్సీ, ఎస్టీ చట్టాలపై అవగాహన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు.

ఆడపిల్లలకు 18 సంవత్సరాలు, మగపిల్లలకు 21 సంవత్సరాలు అనంతరం వివాహాలు చేయాలన్నారు. బాల్య వివాహాలతో ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయన్నారు. విద్యార్థులు బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలను తెలుసుకుని తల్లితండ్రులతో పాటు, కుటుంబ సభ్యులకు అవగాహన కల్పించాలన్నారు. ఎస్సై కె.నరేంద్ర మాట్లాడుతూ బాల్య వివాహాలు చేస్తే నేరమని నేరుగా 100 ఫోన్ చేస్తే ఎస్సీ కార్యాలయంలో కేసు నమోదు చేస్తామని చట్ట పరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాది కోడి శ్రీనివాస్, కె.చిట్టిబాబు, ఎస్‌వీవీ సూర్యనారాయణ, వీఎంఎల్ఎస్ ప్రసన్న గంగాధర్, షేక్ జీమీల, ఎం.అర్జునుడు, ఎం.మంగయ్య, లోకదళ సభ్యులు మెంటే వెంకటేశ్వరావు, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీజేలు లేకుండా నిమజ్జనాలు చేయాలి



అన్నదేవరపేటలో వినాయక మండపం వద్ద సూచనలు చేస్తున్న ఎస్పీ

తాళ్లపూడి: గోదావరిలో వినాయక నిమజ్జనాల చేసే విషయంలో జాగ్రత్తలు పాటించాలని జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ సూచించారు. మండలంలోని పలు గోదావరి రేవులను శనివారం అధికారులతో పరిశీలించి, అనంతరం అన్నదేవరపేట గ్రామంలో వినాయకుడి మండపం దగ్గర కమిటీ సభ్యులు, భక్తులతో మాట్లాడి వారికి వినాయక నిమజ్జనానికి సంబంధించి పలు సూచనలు చేశారు. పోలీసుల సూచనలతో నిర్ణయించిన ప్రదేశాల్లోనే నిమజ్జనాలు చేయాలన్నారు. ఎటువంటి తొందరపాటు నిర్ణయాలు, డీజేలు లేకుండా ప్రశంతంగా ఊరేగింపులు జరుపుకోవాలని ఆదేశించారు. ఆయన వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

పాఠశాల అభివృద్ధికి దాతల సహకారం

చాగల్లు: దాతల సహకారంతో పాఠశాలలు మరింత అభివృద్ధి చెంది విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే దేవాలయాలుగా మారుతాయని ఊనగట్ల జెడ్పీ హైస్కూల్ ప్రిన్సిపాల్ ఎస్‌వీ రమణయ్య అన్నారు. శనివారం ఊనగట్ల జెడ్పీ హైస్కూల్‌లో అభినందన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో సైకిల్ షెడ్డు నిర్మాణానికి రూ.1.37 లక్షలు విరాళం అందజేసిన దాత ఉప్పలపాటి నాగమణి, పాఠశాల పూర్వ విద్యార్థి ఎస్.వీరవెంకట సత్య భాస్కరరావులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు బొల్లిన శివనాగేంద్ర, నందిగం శ్రీనివాసరావు (దత్తుడు) పాల్గొన్నారు.

వైభవోపేతంగా లక్ష్మీ గణపతి హోమం

నల్లజర్ల: అనంతపల్లి సెంటర్‌లో కొలువైయున్న సిద్ధి వినాయక స్వామి ఆలయాన్ని ఇటీవల పునర్మించారు. ఉత్సవాల్లో 4వ రోజు శనివారం లోకశాంతి కోసం లక్ష్మీగణపతి హోమాన్ని వైభవంగా నిర్వహించారు. వేదపండితులు శ్రీనివాస్ బృందం ఆధ్వర్యంలో తొలుత విఘ్నేశ్వరపూజ, పుణ్యాహవచనం, రుత్విక్ వరుణ, పూర్ణాహుతి, వేద ఆశీర్వచనములతో హోమం ప్రారంభించారు. భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా మహిళలు నిర్వహించిన కోలాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. నేడు ఆదివారం విచిత్రవేషాలు, గొర్రెగేదెలు, బుట్టబొమ్మలతో, బాణాసంచా కాల్పులు, బ్యాండు మేళాలతో స్వామి వారి ఊరేగింపు, నిమజ్జనోత్సవం జరుగుతుందని ఉత్సవ కమిటీ తెలిపింది.

ఆటల పోటీలు

దేవరపల్లి: పొగాకు బోర్డు రాజమహేంద్రవరం రీజనల్ మేనేజర్ జీఎల్‌కే ప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అంబటి సత్యనారాయణరావు జిల్లా పరిషత్ హైస్కూలు క్రీడా మైదానంలో శనివారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా రీజియన్ పరిధిలోని ఐదు వేలం కేంద్రాల అధికారులు, సిబ్బందికి ఆటల పోటీలు నిర్వహించారు. దేవరపల్లి వేలం కేంద్రం నిర్వహణాధికారిణి సీహెచ్ హేమస్మిత ప్రారంభించారు. వాలీబాల్, బ్యాడ్మెంటన్, మ్యూజికల్ ఛైర్స్ పోటీలు నిర్వహించారు.